క్లుప్తంగా

రేపు వైఎస్సార్ సీపీ పోరుబాట
– మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీల బాదుడుపై నిరసనగా ఈనెల 27న వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు బుధవారం తెలిపారు. ఎన్నికలకు ముందు తాను అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలను పెంచనని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు నెలల కాలంలోనే విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నెత్తిన రూ.15,485 కోట్లు భారం మోపి, నిలువునా మోసం చేశారన్నారు. దీనికి నిరసనగా నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఏపీసీపీడీసీఎల్ ఈఈ కార్యాలయం వద్దకు వెళ్లి వినతిపత్రాన్ని ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రతాప్ అప్పారావు విజ్ఞప్తి చేశారు.

అయ్యప్ప స్వామికి అభిషేకాలు



ఆగిరిపల్లి: స్థానిక సత్రం సెంటర్లోని గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులు మణికంఠునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెజవాడ శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు పంచామృతాలతో మణికంఠునికి అభిషేకాలు, విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ నిర్మాణానికి వితరణ



తిరువూరు: స్థానిక జగన్నాథపురంలోని పాటి మీద దాసాంజనేయస్వామి దేవస్థాన నిర్మాణానికి దాతలు బుధవారం విరాళాలు అందజేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు సత్యనారాయణ, కొత్తూరు ప్రసాదరావు ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వెల్లంకి సురేంద్రబాబుకు అందజేశారు. 2025 ఫిబ్రవరిలో ఆలయ ప్రతిష్ఠకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

నేటి నుంచి లలితా సహస్రనామ పారాయణం

మైలవరం: మైలవరం గ్రామంలో వేంచేసియున్న ద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయము కోట మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవసానాల చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆకాంక్ష మేరకు శతసహస్ర లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ మహా యజ్ఞం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రోగ్రామ్ ఆర్గనైజర్ వి.బాలాజీప్రసాద్ తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా తెలిపారు.

మరమ్మతు పనులు ప్రారంభం



చిట్టేల(తిరువూరురూరల్): మండలంలోని చిట్టేలలో రబీ సీజన్‌కు కట్టిలేరు ఆయకట్టులో సాగునీటి సమస్య పరిష్కారానికి సాగునీటి సంఘం అధ్యక్షురాలు బొంతు నాగమణి చర్యలు చేపట్టారు. బుధవారం కట్టిలేరు సప్లయ్‌చానల్‌లో పూడికతీత పనులను ఆమె ప్రారంభించారు. రైతుల విజ్ఞప్తి మేరకు త్వరితగతిన పూడిక పనులు పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ సర్పంచి తుమ్మలపల్లి శ్రీనివాసరావు, నీటిసంఘ సభ్యులు అనుమోలు వెంకటేశ్వరరావు, బొంతు మాధవరావు, షేక్ మస్తాన్, బొంతు రామారావు పాల్గొన్నారు.

నేడు రంగా వర్ధంతి

జగ్గయ్యపేట: పట్టణంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యాన గురువారం మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతిని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి కోదాడ రోడ్డులోని రంగా విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఘనంగా నివాళులర్పిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలతోపాటు అన్నదానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినం

- వాడవాడలా క్రిస్మస్ వేడుకలు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



తిరువూరు సీఎస్ఐ టౌన్ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు



విస్సన్నపేట సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనల్లో విశ్వాసులు



నూజివీడు పట్టణంలో క్రీస్తు ప్రతిమను ఊరేగిస్తున్న నిర్వాహకులు

మైలవరం: తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో క్రిస్మస్ పండగను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోక రక్షకుడికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి నుంచే చర్చిలలో ప్రార్థనలు చేశారు. మైలవరం శాంతినగర్‌లోని ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన దివ్య బలిపూజ ప్రసంగంలో అతిథి గురువు జయరాజు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా క్రిస్మస్ గీతాలు ఆలపించారు. పూజ అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. రెవరెండ్ ఫాదర్ చంద్రశేఖర్, ఫాదర్ జోబిన్, బాబు, లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్, ఉపదేశకులు, మదర్ థెరెస్సా యూత్, 16 సంఘాల కథోలిక్ విశ్వాసులు పాల్గొన్నారు. మండలంలోని తోలుకోడు గ్రామంలో సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎస్ఐ డీనరీ చైర్మన్ రెవరెండ్ జీ రవి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదిన వాక్య సందేశం ఇచ్చారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. బుర్రి ప్రతాప్, మైలమాల ఏలేశ్వరరావు, పెండెం సురేష్, మిక్కిలి రమేష్, ఎం.శ్యామ్, రామాల వెంకటేశ్వరరావు, చందు గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు, యూత్ పాల్గొన్నారు.

చాట్రాయి: మండలంలోని చిత్తపూరు, తుమ్మగూడెం, చాట్రాయి చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఆయా చర్చిల్లో కేక్‌లు కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు పాల్గొన్నారు.

చాట్రాయి: క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండలంలోని చనుబండ, చాట్రాయి, కోటపాడు, మర్లపాలెం ఆర్‌సీఎం చర్చిల్లో ఫాదర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చనుబండ సీఎస్ఐ చర్చిలో పాస్టర్ పాల్ ప్రార్థన చేసి కేక్ కట్ చేశారు. పోలవరం, సీఎస్ఐ, పెంతెకోస్తు, క్రీస్తు సంఘం చర్చిలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు.

నూజివీడు: క్రిస్మస్ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి పలు చర్చిల్లో క్రిస్మస్ ప్రార్థనలు ప్రారంభించారు. పట్టణంలోని రాజీవ్ సర్కిల్ వద్ద మేరీమాత చర్చి, నెహ్రూ పేట సీఎస్ఐ సెయింట్ స్టీఫెన్ చర్చి, సమతానగర్‌లోని సీఎస్ఐ టౌన్ చర్చి, నెహ్రూ పేటలోని ఆర్‌సీఎం చర్చి, కొత్తపేట ఎల్‌ఈఎఫ్ చర్చి, ఎస్‌డీఏ చర్చి, అజరయ్యపేటలోని సీఎస్ఐ చర్చిల్లో అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిల్లో కేక్‌లు కట్ చేశారు.

ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో..

సువార్త క్రైస్తవ సంఘం, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి నూజివీడు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రోటరీ ఆడిటోరియంలో జ్ఞానుల అమృత ప్రవచనం నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి హిందూ, ముస్లింలు, క్రైస్తవులు ఒకరికొకరు తినిపించుకున్నారు. అన్నదానం చేశారు. అనంతరం ఏసుక్రీస్తు ప్రతిమను ఊరేగించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఎం.రవి, కృష్ణ, సువార్త క్రైస్తవ సంఘ అధ్యక్షుడు యాదర్, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కిస్మస్ పండగను మండలంలో బుధవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. భక్తులు అర్ధరాత్రి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి ఆర్సీఎం విచారణ చర్చిల్లో ఫాదర్లు అనిల్‌కుమార్, తులిమిల్లి ఆంథోనీ, కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ మోగులూరి ఎలీషా, మూలపాడు సియోను ప్రార్థనా మందిరంలో పాస్టర్ జాన్ క్రిస్మస్ కేక్ కట్‌చేశారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం భక్తులకు వివరించారు. మరియదళ సభ్యులు భక్తిగీతాలు ఆలపించారు. చర్చిలను విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించారు. నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చర్చిల్లో అన్నదాన కార్యక్రమాలు జరిపి న్యూ ఇయర్ క్యాలెండర్లు ఆవిష్కరించారు.

జి.కొండూరు: మండల పరిధిలోని అన్ని చర్చిలలో క్రైస్తవులు బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జి.కొండూరు సీఎస్ఐ చర్చిలో సంఘ కాపరి వై.రాజు, ఆర్సీఎం చర్చిలో ఫాదర్ ఎం.థామస్ ఆధ్వర్యంలో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తిరువూరు: అహింసా మార్గంలో పయనించాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని, నిజమైన విశ్వాసులు క్రీస్తు బోధలు అనుసరించాలని రెవరెండ్ పాకలపాటి ప్రభాకర్ ఉద్బోధించారు. తిరువూరు సీఎస్ఐ టౌన్ చర్చిలో క్రిస్మస్ పర్వదిన సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెవరెండ్ మోజెస్, కొమ్మిన బాపూజీలు వాక్యోపదేశం చేశారు. ఆర్‌సీఎం చర్చిలో దివ్యబలిపూజ, దివ్యసత్ప్రసాద స్వీకరణ, వాక్యోపదేశం కార్యక్రమాలను ఫాదర్ రెవరెండ్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. తెలుగు బాప్టిస్టు, ఎల్‌ఈఎఫ్, కల్వరి, బిలీవర్స్, క్రీస్తు సంఘం తదితర చర్చిలలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో అధికసంఖ్యలో పాల్గొన్నారు. యువతీ యువకులు ప్రార్థనాగీతాలు ఆలపించారు. పరిపూర్ణ చారిటబుల్ ట్రస్టు, ఐడియాస్ సేవాసంస్థల్లో అన్నదానం చేశారు.

తిరువూరు: ఏకొండూరు మండలంలో బుధవారం పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుఝాము వరకు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏకొండూరు, చీమలపాడు, కృష్ణారావుపాలెం, కంభంపాడు, కోడూరు, గొల్లమండల, రేపూడి, అట్లప్రగడ, మాధవరం తదితర గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంది.



నూజివీడు రాజీవ్ సర్కిల్ మేరీమాత చర్చిలో ఫాదర్ లాము జయరాజు, విశ్వాసులు

తిరువూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మల్లేల, రోలుపడి సీఎస్ఐ చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గానుగపాడు, చిట్టేల, ఆంజనేయపురం, చింతలపాడు, రోలుపడి, మునుకుళ్ల, కోకిలంపాడు, పెద్దవరం, ఎర్రమాడు, వావిలాల, కొమ్మిరెడ్డిపల్లి, ముష్టికుంట్ల, వామకుంట్ల, అక్కపాలెం గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

ఆగిరిపల్లి: మండల ప్రజలు క్రిస్మస్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఆర్‌సీఎం, సీఎస్ఐ చర్చిలతో పాటు మండలంలోని అన్ని చర్చిల్లో పాస్టర్లు క్రిస్మస్ కేక్ కట్ చేసి విశ్వాసులకు పంచారు. కనసానపల్లి సీఎస్ఐ చర్చి పాస్టర్ కే ఐజక్ జాన్ క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందించారు. ఆగిరిపల్లి, ఈదర, నెక్కలం గొల్లగూడెం, నరసింగపాలెం, ఈదులగూడెం తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గంపలగూడెం: క్రిస్మస్ పండగను మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం విశ్వాసకులు ఘనంగా జరిపారు. గంపలగూడెం, తోటమూల, మేడూరు, అమ్మిరెడ్డిగూడెం, పెనుగొలను, ఊటుకూరు, వినగడప దుందిరాలపాడు, గోసవీడు, గుళ్ళపూడి, చల్లగుండ్లవారిపాలెం, అనుముల్లంక తదతర గ్రామాల్లో చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విశ్వాసకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తోటమూల ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ముందుగా దివ్యబలి పూజ ఘనంగా నిర్వహించారు.

విస్సన్నపేట: మండలంలోని పలు చర్చిలలో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు జరిగాయి. పట్టణంలోని సీఎస్ఐ చర్చితో పాటు పలు చర్చిలలో క్రైస్తవులు భక్తిగీతాలు ఆలపించారు. పాస్టర్లు కేక్ కట్ చేసి విశ్వాసులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జనన వృత్తాంతం తెలిపే బొమ్మలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మండలంలోని పుట్రేల, తెల్లదేవరపల్లి, కొండపర్వ, కలగర, నరసాపురం, తాతకుంట్ల తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

ముసునూరు: మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలకు వైభవంగా నిర్వహించారు. హిందూ, ముస్లింలు క్రైస్తవులతో కరచాలనం, ఆలింగనాలు చేస్తూ రోజంతా ఉత్సాహంగా గడిపారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు రమణక్కపేట, ముసునూరు, కాట్రేనిపాడు ఆర్‌సీఎం విచారణల పరిధిలోని లోపూడి, వలసపల్లి, వేల్పుచర్ల, కాట్రేనిపాడు, చెక్కపల్లి, ముసునూరు, చింతలవల్లి, చెక్కపల్లి, గోపవరం, వేల్పుచర్ల ఆర్‌సీఎం, సీఎస్ఐ, రక్షణ సైన్యం చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. లోపూడిలోని వివిధ చర్చిల్లో జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ వరికూటి ప్రతాప్ కేక్ కట్ చేసి మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రమణక్కపేట, ముసునూరు విచారణ ఫాదర్లు జోసఫ్ తంబి, జాన్ భారతి, సహాయక ఫాదర్లు ఇలవర్సన్, నోవిస్ మాస్టర్ జోయ్ అమల్, క్లారెట్ ఫాదర్ నిర్మల్‌కుమార్, విలియమ్, దివ్య పూజాబలి సమర్పించి, క్రిస్మస్ సందేశాలను అందజేశారు. లోక రక్షకుడు మనకోసం పుట్టాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసును ఆరాధించాలని సందేశమిచ్చారు.



మైలవరం ఆర్‌సీఎం చర్చిలో దివ్య బలి పూజలో గురువు జయరాజు తదితరులు



తోటమూల ఆర్సీఎం చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఫాదర్ ప్రవీణ్ తదితరులు



నూజివీడు రాజీవ్ సర్కిల్ మేరీమాత చర్చిలో ఫాదర్, విశ్వాసులు



జి.కొండూరు సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలో భక్తులు



ముసునూరు చర్చిలో దివ్యపూజా బలి సమర్పిస్తున్న ఫాదర్ జోసెఫ్‌తంబి



ముసునూరు ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనల్లో విశ్వాసులు



తోలుకోడు సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ సందేశం ఇస్తున్న రెవరెండ్ రవి



చనుబండ సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ పాల్



గుడిపాడు ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



ఇబ్రహీంపట్నం ఆర్సీఎం చర్చిలో దైవ సందేశం ఇస్తున్న ఫాదర్ అనిల్ కుమార్



కనసానపల్లిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్ ఐజక్ జాన్

ఘనంగా అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి



ఇబ్రహీంపట్నంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



నూజివీడులో మాట్లాడుతున్న బోను అప్పారావు, నాయకులు

ఇబ్రహీంపట్నం: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆపార్టీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ సీనియర్ నాయకులు రేగళ్ల రఘునాథరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారాసు కృష్ణమోహన్ మాట్లాడుతూ వాజ్‌పేయి పాలనలో రైతుల శ్రేయస్సు కోసం సడక్ రోడ్లు, జాతీయ రహదారుల అనుసంధానం దేశ వ్యాప్తంగా జరిగాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చల్లా ఆంజనేయులు, కూనల యుగంధర్, సత్యవతి, బొర్రా ప్రవీణ్, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు: మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి తన పాలనలో ఆదర్శవంతమైన పాలనను అందించి దేశాభివృద్ధికి ఎంతో కృషిచేసిన మహానుభావుడని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బోను అప్పారావు అన్నారు. వాజ్‌పేయి శత జయంతిని పట్టణంలోని చిన్నగాంధీబొమ్మ సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటూరి ప్రసాద్, వాసు, వసుంధర, భావరాజు పుల్లారావు పాల్గొన్నారు.

మైలవరం: భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి కార్యక్రమం మైలవరంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మైలవరం బీజేపీ కార్యాలయం ప్రాంగణంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మైలవరం నియోజకవర్గం కో కన్వీనర్ పి.వెంకటేశ్వరరావు, మండల యువ మోర్చా అధ్యక్షుడు జే నరేంద్ర, పట్టణ పార్టీ కన్వీనర్ మట్ట రామారావు, నాయకులు పీ కోటేశ్వరరావు, జే మానిక తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని బుధవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ నాయకులు అన్నవరపు క్రాంతికుమార్, కొదుమూరి సూర్యప్రకాశరావు, కే నాగగోపాలకృష్ణ, వనమా సుజాత, ఎస్.యుగంధర్, సీహెచ్ హనుమంతరావు, పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆగిరిపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు కొవ్వలి బాబూరావు ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. దేశ ప్రధానిగా ఆయన చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ, సంస్కరణలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు జలసూత్ర శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



మైలవరంలో వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



గంపలగూడెంలో వాజ్‌పేయి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

లక్ష తులసి పూజ



రంగనాయకస్వామి ఆలయంలో లక్ష తులసీదళాలతో పూజలు

తిరువూరు: స్థానికంగా పలు దేవాలయాల్లో బుధవారం విశేష పూజలు జరిగాయి. శ్రీరాజ్యలక్ష్మీ సమేత రంగనాయకస్వామి దేవాలయంలో లక్ష తులసీ దళాలతో జరిగిన విశేషార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోదండ రామాలయం, శ్రీవేంకటాచల స్వామి దేవస్థానం, రాజుపేట శ్రీవీరాంజనేయస్వామి ఆలయాల్లో జరిగిన ధనుర్మాస పూజల్లో మహిళలు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలని ఆందోళన

నూజివీడు: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీపీఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ హరినాథ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అమిత్‌షా రాజీనామా చేయాలనే డిమాండ్‌ను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రక్షించండి! దేశాన్ని కాపాడండి! అనే నినాదంతో ప్రతి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ఈనెల 30న ఆందోళనలు చేయాలని ఐదు వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐఎంఎల్ లిబరేషన్ నాయకులు, కార్యకర్తలు ఇతర వామపక్ష పార్టీలతో కలిసి అవకాశం ఉన్నచోట్ల ఆందోళనల్లో పాల్గొనాలని హరినాథ్ విజ్ఞప్తి చేశారు.

సాంస్కృతిక కళావేదిక నిర్మాణానికి విరాళం

కృష్ణలంక (విజయవాడ తూర్పు) : పట్టణంలోని రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయంలో సాంస్కృతిక కళా వేదిక నిర్మించేందుకు దాత విరాళం ఇచ్చారు. సీపీఎం నాయకులకు బుధవారం కృష్ణలంకకు చెందిన నడికట్టు వెంకట సుబ్బమ్మ ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ మంచి ఆలోచనతో కళా వేదిక నిర్మాణానికి విరాళం అందజేసిన సుబ్బమ్మను అభినందించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత నడికట్టు వెంకటరెడ్డి, వారి పిల్లల పేరు మీద మెమోరియల్ హాల్ ప్రారంభిస్తామని చెప్పారు. వెంకట సుబ్బమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు డి.కాశీనాథ్, ఎస్.హరినారాయణ, చంద్రశేఖర్, కృష్ణ, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం నాయకులకు విరాళం అందజేస్తున్న వెంకటసుబ్బమ్మ

108 వెండి తమలపాకులు వితరణ



మేడూరు(గంపలగూడెం): మండలంలోని మేడూరు వీరాంజనేయస్వామి ఆలయంలో స్వామికి అలంకరించేందుకు భక్తుడు 108 తమలపాకులను బుధవారం ఆలయ అర్చకులు కోమందూరి అంజనేయాచార్యులకు వితరణ చేశారు. తిరువూరు పట్టణానికి చెందిన నాళ్ళా వెంకటనరశింహారావు రూ.6,37,725 విలువైన తమలపాకులను తయారు చేయించి ఆలయంలో ఇచ్చారు. తమలపాకులకు అర్చకులు ప్రత్యేకపూజ చేసిన స్వామికి అలంకరించారు. దాత నాళ్ళా వెంకట నరశింహారావు, కుటుంబీకులను స్వామి దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వదించి, ప్రసాదం అందజేశారు.